
www.vishalabharati.com
epaper:vishalabharati.com
గురువారం, హైదరాబాద్
07 సెప్టెంబర్ 2023

# విశాల భారతి
GREATER HYDERABAD
తెలుగు దినపత్రిక

## విలేకరులు కావలెను

మీకు వత్తిడి లేని జర్నలిజంపై ఆసక్తి ఉందా..? అయితే మీకు ఆ అవకాశాన్ని మేం కల్పిస్తాం. స్థానిక సమస్యలపై అవగాహనతో కూడిన అనుభవం ఉంటే చాలు.. సమాజహితమే లక్ష్యంగా వెలువడి, ఎంతో నిబద్ధతతో తక్కువ కాలంలోనే రాష్ట్ర వ్యాప్తంగా శరవేగంగా విస్తరిస్తున్న 'విశాల భారతి' తెలుగు దినపత్రిక మీకు అవకాశం కల్పిస్తుంది. ఉమ్మడి రంగారెడ్డి, హైదరబాద్ మెదక్ జిల్లాల్లో పనిచేసేందుకు జిల్లా ఇన్‌చార్జిలు , మండల రిపోర్టర్లు కావలెను. జర్నలిజంలో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యం ఉంటుంది.



సంప్రదించవలసిన నంబర్లు
ఫోన్ : 85004 62531,99084 15381
మెయిల్ : ashokvbnews@gmail.com



## తమ భూమి రిజిస్ట్రేషన్ చేయడానికి తహసీల్దార్‌కు అభ్యంతరం ఏమిటి?

- స్లాట్ బుక్ అయినా ఆపడంలో అంతర్యం ఏమిటి.?
- కొత్తూరు తహసీల్దార్ కార్యాలయం ముందు బాధితుల ఆందోళన.

3

# గిరిజనులు ఆత్మగౌరవంగా జీవిస్తున్నారు

## ఆదివాసీల అభివృద్ధి, సంక్షేమంకు ప్రభుత్వం పెద్దపీట

### షాద్‌నగర్ ఎమ్మెల్యే వై. అంజయ్యయాదవ్



**షాద్‌నగర్, విశాలభారతి:** తెలంగాణలో గిరిజనులు ఆత్మగౌరవంగా జీవిస్తున్నారని,ఆదివాసీల అభివృద్ధి, సంక్షేమంకు ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని షాద్‌నగర్ ఎమ్మెల్యే వై.అంజయ్యయాదవ్ అన్నారు. 'అపన్ తండేమా.. అపన్ రాజ్' అన్న వారి ఆకాంక్ష నెరవేరిందని,పల్లె, పట్టణాలకు దూరంగా ఉన్న గూడాలు, తండాలు గ్రామ పంచాయతీలుగా ఏర్పడడంతో అభివృద్ధి పథంలో పయనిస్తున్నాయన్నారు.షాద్ నగర్ నియోజకవర్గంలో అనేక తండాలకు రోడ్ల సౌకర్యం కల్పిస్తూ

..మిగతా 2 లో



## అమరుల త్యాగఫలాలను స్మరించుకుందాం

బీజేపీ రాష్ట్ర యువనాయకులు ఏపీ.మిథున్ రెడ్డి

5



## గురువులు సమాజానికి మార్గదర్శకులు

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- ఘనంగా ప్రైవేటు పాఠశాలల ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు
- 200 మంది ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సత్కారం

3



## గణేశ్‌ఉత్సవాలు ప్రశాంతంగా జరుపుకోవాలి

- రాచకొండ సీపీ డీఎస్ చౌహాన్
- నగర ప్రజలు పోలీసులకు సహకరించాలని పిలుపు
- గణేశ్ ఉత్సవాలకు బందోబస్తుపై సిబ్బందికి సూచనలు

2



# ప్రమాదకర పరిస్థితిల్లో శామీర్ పేట చెరువు







**మేడ్చల్,విశాలభారతి:** రెండవసారి శామీర్ పేట్ చెరువు నిండటంతో అలుగెల్లి ఉప్పొంగుతున్న నీరు గతంలో కన్నా ఈసారి రెండింతల నీరు చెరువులో చేరడంతో నీరు ప్రవహించే ప్రవాహ వేగం వల్ల మిషన్ భగీరథ పైప్ లైన్ డ్యామేజ్ అయ్యే పరిస్థితి ఉన్నది. కావున అక్కడ ఎలాంటి ఇబ్బంది జరుగకుండా మిషన్ భగీరథ అధికారులు సూపరిండెంట్ ఇంజనీర్ శ్రీనివాస చారి ,ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నరసింహులు గౌడ్ ,డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మహేందర్ నాయక్, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ హరిణి, ఉప్పొంగి వస్తున్న నీరు ప్రవాహాన్ని వేగాన్ని తగ్గించేందుకు ప్రతిక్షణం సమాచారం తెలుసుకుంటూ జెసిబి సహాయంతో వేగాన్ని తగ్గించేందుకు రాళ్లు భారీ ఇనుప పైపులు అడ్డుగా పెట్టుతున్నారు. ఎన్నో ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ వేగాన్ని తగ్గించడానికి చాలా ప్రయాస పడుతున్నారు మిషన్ భగీరథ కాంట్రాక్టు కార్మికులు అనిల్ గౌడ్,కళ్యాణ్ కుమార్, శ్రీకాంత్ గౌడ్,అక్బర్ బేగ్,సాయికుమార్ రెడ్డి సంఘటన స్థలంలో ఉండి ప్రతిదీ చూసుకుంటూ మిషన్ భగీరథ పైప్ లైన్ కు ఎలాంటి ఇబ్బంది కలగకుండా శ్రమిస్తూనే ఉన్నారు. ఒకవేళ మిషన్ భగీరథ పైప్ లైన్ కనుక డ్యామేజ్ అయినట్లు అయితే 20 నుండి 25 రోజుల వరకు 38 గ్రామాలకు నీరు అందకుండా పోయే పరిస్థితి నెలకొంది. ఫలితంగా ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఉండేందుకు ప్రయత్నాలు చేస్తున్నామని మిషన్ భగీరథ కాంట్రాక్ట్ కార్మికులు అనిల్ కుమార్ గౌడ్ తెలిపారు.

# గిరిజనులు ఆత్మగౌరవంగా జీవిస్తున్నారు

**మొదటిపేజీతరువాయి**

10.25 కోట్ల రూపాయలను మంజూరు చేసినట్టు ఎమ్మెల్యే ప్రకటించారు.

**రూ. 10.25 కోట్ల పనులు వీటికే..**

షాద్ నగర్ నియోజకవర్గంలోని తండాలకు బి.టి రోడ్ల నిర్మాణం కోసం 10.25 కోట్లు మంజూరు చేయించిన ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ముఖ్యమంత్రి కేసిఆర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపారు.నియోజకవర్గంలోని దర్గా రోడ్డు నుండి కోల్ బాయి తండా, మేకగూడ గ్రామం రూ. 1.60 కోట్లు, ఫరూక్ నగర్ మండలం వెలిజర్ల నుండి జీడిగడ్డ తండా రూ. 1.20 కోట్లు, చింతగట్టుతండా నుండి పొల్కొనిగుట్ట తండా రూ. 1.20 కోట్లు, ఆర్&బి రోడ్డు నుండి బలిజరాల తండా, వేములనర్వ గ్రామం రూ. 65 లక్షలు, పి.ఆర్ రోడ్డు నుండి నానుతండా వయా బాల్యతండా, తొమ్మిది రేకుల గ్రామం రూ. 2 కోట్లు, జడ్పీ రోడ్డు నుండి పిట్టలగడ్డ తండా, కందివనం గ్రామం రూ. 70 లక్షలు. పి.ఆర్ రోడ్డు నుండి ధర్మా తండా, మేకగూడ గ్రామం రూ. 30 లక్షలు. పి.ఆర్ రోడ్డు నుండి చీలంబాయి తండా, ఆయోధ్యపూర్ తండా రూ. 1.50 కోట్లు ఎం.ఎస్.ఎన్ ఫార్మ నుండి పెద్దకుంట తండా, నందిగామ గ్రామం రూ. 40 లక్షలు. జాకారం జడ్పీ రోడ్డు నుండి వేపకుచ్చ తండా, చింతకుంట తండా గ్రామం రూ. 70 లక్షలు ప్రభుత్వం నుండి మంజూరు అయినవి.తండాలకు పెద్ద ఎత్తున పనులు మంజూరు కావడంతో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, గిరిజన ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# అమరుల త్యాగఫలాలను స్మరించుకుందాం



**షాద్ నగర్,విశాలభారతి:** స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన అమరవీరులను ప్రతి పౌరుడు స్మరించుకోవాలనే కేంద్ర ప్రభుత్వం ఆజాదిక అమృత్ మహోత్సవంలో భాగంగా "నా భూమి నా దేశం" కార్యక్రమం చేపట్టిందని బీజేపీ రాష్ట్ర యువనాయకులు ఏపీ.మిథున్ రెడ్డి అన్నారు. బుధవారం షాద్ నగర్ నియోజకవర్గం కేశంపేట మండల కేంద్రంలో బీజేపీ కేశంపేట్ మండల ప్రధాన కార్యదర్శి రొల్లు రఘురాం ఆధ్వర్యంలో బీజేపీ శ్రేణులు ప్రతి ఇంటి నుండి పిడికెడు మట్టి సేకరించారు.ఈ సందర్భంగా మిథున్ రెడ్డి మాట్లాడుతూ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ "నా భూమినా దేశం" కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటి నుండి పిడికెడు మట్టి సేకరించి అమరవీరులను స్మరించుకుంటూ ఢిల్లీలో అమృత వాటిక నిర్మించాలని తలపించారన్నారు. భారతదేశం అభివృద్ధి చెందిన దేశంగా ఎదగాలనేది మోడీ లక్ష్యమని, ఇందులో విద్యార్థులది ముఖ్యమైన పాత్ర ఉంటుందని అన్నారు. సంఘసేవకులు కావాలని, హక్కులతో పాటు బాధ్యతలను నిర్వహించే ఉత్తమపౌరులుగా మెలగాలని అన్నారు. మట్టి సేకరణ కార్యక్రమం గొప్ప కార్యక్రమమని, ఇందులో అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈకార్యక్రమంలో బీజేపీ నాయకులు పల్లె అంజయ్య, కొత్తింటి మల్లేష్, సిల్వర్ లింగయ్య, కానం ఉదయ్ గౌడ్, కంచుకోట మణికంఠ, మల్తుంకార్ శివాజీ, కర్రెడ్ల నరేందర్ రెడ్డి, బాయిగడ్డ ఐలయ్య, కంచుకోట నరసింహ, ఉడుత హరికృష్ణ, కొక్కల కుమార్ గుప్తా, లెంకపోతుల విఠల్ గౌడ్, కంచుకోట మహేష్, బడక వేణుగోపాల్, రావుల శ్రీనివాస్, శివకుమార్ చారి, వాంకుడవత్ రాజు నాయక్, వాంకుడావత్ రెడ్డి నాయక్, పాలాది శ్రీనివాస్, తట్టేపల్లి నరసింహ, మందడి సురేష్, రావుల పెంటయ్య, జెట్టూరి గోపాల్ రెడ్డి, అల్లం ప్రతాప్ రెడ్డి, పాండురంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గీతం అధ్యాపకుడు చిప్ప ప్రవీణ్ కు డాక్టరేట్



**పటాన్‌చెరువిశాలభారతి:** 'క్రాస్టాక్ ప్రేరిత ప్రభావాలు, ఆన్ చిప్ వీఎల్ఎస్ఐ ఇంటర్ కనెక్ట్ పనితీరు విశ్లేషణ' అనే అంశంపై సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించిన హైదరాబాద్, గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలోని ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ చిప్ప ప్రవీణ్ కుమార్ కు డాక్టరేట్ వరించింది. వాసవీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ ఈసీఈ విభాగాధిపతి ప్రొఫెసర్ ఇ.శ్రీనివాసరావు, ఉస్మానియా విశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ కళాశాల వైస్‌ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ పి.చంద్రశేఖర్ లు ఈ పరిశోధనను పర్యవేక్షించినట్టు బుధవారం వెల్లడించారు. క్రాస్టాక్‌ప్రేరిత ప్రభావాలను అధ్యయనం చేయడం, నూతన పద్ధతులను ఉపయోగించి అధునాతన ఆన్ చిప్ వీఎల్ఎస్ఐ ఇంటర్ కనెక్ట్ పదార్థాల పనితీరు విశ్లేషణపై ఈ పరిశోధన దృష్టి సారించినట్టు తెలిపారు. ప్రవీణ్ కుమార్ సమర్పించిన సిద్ధాంత వ్యాసం ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి పీహెచ్ డీ పట్టా సాధించడం పట్ల గీతం విశ్వవిద్యాలయం, హైదరాబాద్ అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీఎస్ రావు, రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, కోర్ ఇంజనీరింగ్ డీన్ ప్రొఫెసర్ వి.ఆర్.శాస్త్రి, స్కూల్ ఆఫ్ టెక్నాలజీ అసోసియేట్ డైరెక్టర్ ప్రొఫెసర్ ఎన్.సీతారామయ్య, ఈఈసీఈ విభాగాధిపతి డాక్టర్ టి.మాధవి, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది పలువురు అభినందించినట్టు పేర్కొన్నారు.





# నీలం మధుకు ఎమ్మెల్యే టిక్కెట్ ఇవ్వాలి

- **పటాన్ చెరుపై బీఆర్ఎస్ అధిష్టానం పునారాలోచించాలి**
- **నీలం మధుకు రజక సంఘం నేతల మద్దతు**
- **ఇస్నాపూర్ జాతీయ రహదారిపై రాస్తారోకో**

**పటాన్ చెరువిశాలభారతి:**
నీలం మధు ముదిరాజ్ కు పటాన్ చెరు నియోజకవర్గం నుంచి బిఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేసే అవకాశం ఇవ్వాలని పటాన్ చెరు నియోజకవర్గ రజకుల ఐక్యవేదిక డిమాండ్ చేసింది. ఇస్నాపూర్ చౌరస్తాలోని బాలాజీ ఫంక్షన్ హాల్లో రజక సంఘం రాష్ట్ర కార్యదర్శి చాకలి వెంకటేష్ నాయకత్వంలో నీలం మధుకు మద్దతుగా రజకుల ఐక్య వేదిక సమావేశం నిర్వహించారు. అనంతరం ఇస్నాపూర్ జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. బీఆర్ఎస్ టిక్కెట్ ఇవ్వని పక్షంలో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసినా నీలం మధుకు తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు. రాష్ట్రంలోనే అతి పెద్దదైన చాకలి ఐలమ్మ కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేసి తమకు ప్రత్యేక గుర్తింపు తీసుకువచ్చిన నీలం మధుకు తోడుగా నిలుస్తామని భరోసా ఇచ్చారు. రాష్ట్రంలో 30 లక్షల మంది ఉన్న రజకులకు ఒక టికెట్టు కూడా కేటాయించకపోవడం తప్పు పట్టారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి కేసీఆర్ పునరాలోచించుకొని పటాన్ చెరు ఎమ్మెల్యే టికెట్ నీలం మధు ముదిరాజ్ కు కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పటాన్ చెరు మండల అధ్యక్షులు గణేష్, గుమ్మడిదల మండల అధ్యక్షులు వీరేష్, అమీన్ పూర్ మండల అధ్యక్షులు నాగేష్, రామచంద్రపురం మండల అధ్యక్షులు నరసింహ, జిల్లా ప్రధాన కార్యదర్శి పోచయ్య, లక్ష్మణ్, ఆశయ్య, రవి, సందీప్, గోపాల్, నారాయణ, సురేశ్, బాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# గణేశ్ ఉత్సవాలు ప్రశాంతంగా జరుపుకోవాలి



**విశాల భారతి, హైదరాబాద్:** ఈ నెల 18 నుంచి ప్రారంభం కానున్న గణేశ్ ఉత్సవాలకు సంబంధించిన భద్రతా ఏర్పాట్లపై రాచకొండ పోలీస్ కమిషనర్ డీఎస్‌చౌహాన్ , డీసీపీలు, అడిషనల్ డీసీపీలు, ఏసీపీలు , అన్ని పీఎస్ ల ఎస్‌హెచ్‌వోలతో బుధవారం నేరేడ్‌మెట్‌లోని కమిషనర్ ఆఫీస్‌లో రివ్యూ మీటింగ్‌నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, రాష్ట్రంలో జరుపుకొనే అతి పెద్ద ఉత్సవాల్లో ఒకటైన గణేష్ వేడుకలను ప్రజలు శాంతియుతంగా, ఘనంగా జరుపుకోవాలన్నారు. గణేష్‌నిమజ్జనం ప్రణాళిక ప్రకారం జరగాలని, ఎక్కడ ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా చూడాలని అధికారులకు సూచించారు. గణేష్ విగ్రహాల ప్రతిష్టాపన విషయంలో నిర్వాహకులతో, ఇన్ స్పెక్టర్లు ముందుగానే సమావేశమై ఏర్పాట్లపై సమీక్షించాలన్నారు. గణేష్‌వేడుకల్లో ఎక్కడా శాంతిభద్రతల సమస్య రానివ్వవద్దని, ఈ విషయంలో అందరూ సమిష్టిగా కృషి చేయాలన్నారు. ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా ప్రశాంతమైన వాతవరణంలో వేడుకలు జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఇన్ స్పెక్టర్లు అన్ని శాఖలతో సమన్వయం చేసుకుని విధులు నిర్వర్తించాలన్నారు. డయల్ 100 కు వచ్చే కాల్స్ ను ప్రత్యేక శ్రద్ధతో పరిగణించాలన్నారు. సీసీటీవీలపై దృష్టి సారించాలన్నారు. విజిబుల్ పోలీసింగ్ కు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు.

సుప్రీంకోర్టు ఉత్తర్వుల మేరకు రాత్రి 10 గంటల వరకు మాత్రమే స్పీకర్లను వినియోగించాలన్నారు. మండపాల్లో డిజే ఏర్పాటుకు అనుమతి లేదని మండపం నిర్వహకులు, కమిటీలకు అధికారులు వివరించి చెప్పాలని సూచించారు. గణేష్ మండపంలో రోజంతా కనీసం ఒక వాలంటీర్ తప్పనిసరిగా ఉండే విధంగా నిర్వహకులు తగు చర్యలు తీసుకోవాలని, భక్తుల సందర్శనను దృష్టిలో వుంచుకుని మండపాలలో క్యూలైన్లను ఏర్పాటు చేయాలని సూచించారు. మండపాల్లో షార్ట్ సర్క్యూట్ జరగకుండా నాణ్యత గల వైర్లను ఉపయోగించేలా చొరవ తీసుకొవాలని, గణేష్ మండపాల నిర్వాహకులు, కమిటీ వివరాలు, మండపాల బాధ్యత వహించే వారి వివరాలు, ఫోన్ నెంబర్లతో కూడిన ఫ్లెక్సీలను మండపంలో ఏర్పాటు చేయాలన్నారు. ఆయా పోలీస్ స్టేషన్ పరిధిలో వున్న గణేష్ మండపం నిర్వాహకుల కమిటీ వివరాలు తీసుకోవాలని, విద్యుత్ ప్రమాదాలు జరగకుండా, సరఫరాలో అంతరాయం లేకుండా సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకొవాలని ఆదేశించారు. ప్రతి గణేష్‌మండపం దగ్గర విధిగా పాయింట్ పుస్తకం ఏర్పాటు చేసుకోవాలని, పోలీస్ ఉన్నతాధికారులు తనిఖీకి వచ్చినప్పుడు అందులో వ్రాసి సంతకం చేస్తారని తెలిపారు. వినాయక మండపాల దగ్గర ఎటువంటి సమస్యలు, ఘర్షణలు లేకుండా చర్యలు చేపట్టాలని, సమస్యాత్మక ప్రాంతాలు వుంటే బందోబస్తును పెంచాలని సూచించారు. అవసరమైన ప్రదేశాల్లో ప్రత్యేక పికెట్ ఏర్పాటు చేయాలన్నారు. ప్రజలందరూ పోలీసులకు సహకరించాలన్నారు. గణేష్ శోభాయాత్రలో ఎలాంటి ఆటంకాలు తలెత్తకుండా నిర్వహించడానికి పటిష్టమైన పోలీసులతో బందోబస్తు, నిమజ్జనోత్సవానికి అవసరమైన పోలీస్ బందోబస్తు, స్విమర్స్, నిమజ్జనానికి వినియోగించే క్రేన్స్, లైటింగ్స్, సీసీ టీవీ కెమెరాల ఏర్పాటుపై సంబంధిత శాఖల సమన్వయంతో నిమజ్జనాన్ని విజయవంతం చేసేందుకు ముందస్తు ప్రణాళిక సిద్ధం చేయాలని సూచించారు. అదేవిధంగా రాచకొండ పోలీస్ కమీషనరేట్ పరిధిలో ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా పరిస్థితిని పర్యవేక్షించాలని సూచించారు. 24 గంటలు నిరంతరాయంగా విద్యుత్తు సరఫరా చేయాలన్నారు. ప్రజలు, భక్తులకు ఇబ్బందులు లేకుండా రోడ్డు మరమ్మతు పనులు, శానిటైజేషన్ పనులను చేపట్టాలన్నారు.







# గురువులు సమాజానికి మార్గదర్శకులు

- **ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**
- **ఘనంగా ప్రైవేటు పాఠశాలల ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు**
- **200 మంది ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సత్కారం**





**పటాన్ చెరువిశాలభారతి:** గురువులు సమాజానికి మార్గదర్శకులని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్ చెరు పట్టణంలోని జిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్లో గురుపూజోత్సవం పురస్కరించుకొని ఎమ్మెల్యే జిఎంఆర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నియోజకవర్గస్థాయి ప్రైవేటు పాఠశాలల ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై వేడుకలను ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ..గురువు లేని విద్య గుడ్డి విద్య అని, గురువు లేకుండా ఏ విద్యార్థి రాణించలేడని అన్నారు. సమాజంలో గురువులకు ఉన్నగౌరవ స్థానం ఎవ్వరికి లేదన్నారు. నాడు ఉన్నత స్థానాల్లో ఉన్న వారు తల్లిదండ్రులు కంటే గురువులనే మొదటగా గుర్తించుకుంటున్నారని తెలిపారు.

తాను ఎంపీపీగా ఉన్నప్పటినుండి నేటి వరకు ప్రతి ఏటా గురుపూజ వేడుకలను పండగల నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం నియోజకవర్గ పరిధిలోని 200 ప్రైవేటు పాఠశాలల ఉత్తమ ఉపాధ్యాయులకు ఎమ్మెల్యే సత్కరించారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాల ఉపాధ్యాయునిలు నిర్వహించిన సంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి. ప్రతి ఏటా ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయుల కోసం గురుపూజోత్సవ వేడుకలు నిర్వహించడం పట్ల ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డికు పటాన్ చెరు నియోజకవర్గ ప్రైవేటు పాఠశాల సంఘం ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ప్రభాకర్, డిఆర్డిఏ పిడి శ్రీనివాసరావు, జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్, ఆత్మ కమిటీ చైర్మన్ కుమార్ గౌడ్, సీనియర్ నాయకుడు దశరథ్ రెడ్డి, గూడెం మధుసూదన్ రెడ్డి, వెంకటేష్ గౌడ్, డిసిసిబి డైరెక్టర్ రాఘవేంద్ర రెడ్డి, మండల విద్యాధికారి పి పి రాథోడ్, మాజీ కార్పొరేటర్ అంజయ్య, ప్రైవేటు పాఠశాలల సంఘం స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ సాయి తేజ, నియోజకవర్గ అధ్యక్షులు విలియం జేమ్స్, జగన్మోహన్, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# తమ భూమి రిజిస్ట్రేషన్ చేయడానికి తహసీల్దార్ కు అభ్యంతరం ఏమిటి?



**షాద్ నగర్,విశాలభారతి:** షాద్ నగర్ నియోజకవర్గం కొత్తూరు మండల తహసిల్దార్ కార్యాలయం వద్ద తమకు భూమి రిజిస్ట్రేషన్ చేయకుండా అధికారులు ఇబ్బందులకు గురిచేస్తున్నారంటూ బాధితులు కొత్తూరు తహసీల్దార్ కార్యాలయం ముందు ఆందోళనకు దిగారు.రిజిస్ట్రేషన్ కోసం స్లాట్ బుక్ అయినా రిజిస్ట్రేషన్ లు ఆపడంలో అంతర్యం ఏమిటని బాధితులు ప్రశ్నిస్తున్నారు. వివరాలలోకి వెళితే మండలపరిధిలోని పెంజర్ల గ్రామానికి చెందిన కొందరు దళితులు తమ భూమిని విక్రయించుకోవడానికి మంగళవారం కార్యాలయానికి వచ్చారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం స్లాట్ కూడా బుక్ అయింది.కాని ఆ భూమి విషయంలో అభ్యంతరాలు ఉన్నాయంటూ తహసీల్దార్ రిజిస్ట్రేషన్ లు ఆపివేశారు. అసలు స్లాట్ బుక్ అయ్యాక ఎందుకు రిజిస్ట్రేషన్ చేయడం లేదు. ఆ రిజిస్ట్రేషన్ ఆపడం వెనకాల ఉన్న మతలబు ఏమిటి అంటూ దళితులైన బాధితులు అధికారులను ప్రశ్నిస్తున్నారు. బుధవారం తిరిగి రిజిస్ట్రేషన్ కోసం వచ్చిన రైతులకు తహసీల్దార్ లాంగ్ లీవ్ పెట్టారని కార్యాలయ సిబ్బంది చెప్పడంతో వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. సరైన కారణం లేకుండా రిజిస్ట్రేషన్ లు చేయకుండా ఆపడమే కాకుండా తహసీల్దార్ ఆకస్మికంగా సెలవుపై వెళ్లడంతోవారి ఆగ్రహం కట్టలు తెంచుకుంది. కార్యాలయ సిబ్బందిని బయటికి పంపికార్యాలయానికి గడియ పెట్టిన బాధితులు కార్యాలయం ముందు ధర్నాకు దిగారు. పోలీసులు సంఘటన స్థలానికి వచ్చి ఆందోళన విరమింపచేయడానికి ప్రయత్నం చేశారు. అయితే స్థానిక నాయకుడు ఎర్రోళ్ల జగన్ షాద్ నగర్ ఆర్డీవోకు ఫోన్ ద్వారా సమాచారం అందజేశారు. అయితే సాయంత్రం ఆర్డీఓ కార్యాలయాన్ని సందర్శిస్తానని హామీ ఇవ్వడంతో బాధితులు తాత్కాలికంగా అక్కడ ఆందోళన విరమించారు. ఆందోళన నేపథ్యంలో కార్యాలయంలో రిజిస్ట్రేషన్లు స్తంభించిపోయాయి. తహసీల్దార్ లేకపోతే ఇక్కడ రిజిస్ట్రేషన్ చేసే మరో అధికారిని ప్రత్యామ్నాయంగా కేటాయించక పోవడం పట్ల ప్రజలు ఆశ్చర్యం వ్యక్తంచేస్తున్నారు.

# తానా అంతర్జాతీయ కవి సమ్మేళనానికి ప్రత్యేక ఆహ్వానితులుగా..

## కవి డాక్టర్ మోటూరి నారాయణరావు



**పటాన్ చెరువిశాలభారతి:** ఉత్తర అమెరికా తెలుగు సంఘం, తానా ప్రపంచ సాహిత్య వేదిక సెప్టెంబర్ 9వ తేదిన శ్రీ కాళోజీ నారాయణరావు జయంతిని పురస్కరించుకుని నిర్వహించనున్న "తెలంగాణ భాషా దినోత్సవం" సందర్భంగా జరుగబోతున్న అంతర్జాతీయ కవి సమ్మేళనానికి తెలంగాణ రాష్ట్రం శేరిలింగంపల్లికి చెందిన ప్రముఖ కవి, తెలుగు వెలుగు సాహిత్య వేదిక జాతీయ కార్యదర్శి, ఎస్.వీ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ మోటూరి నారాయణరావు ప్రత్యేక ఆహ్వానితులుగా తానా సంస్థ వారు ఆహ్వానించారు. తానా నిర్వహిస్తున్న ఇంతటి ప్రతిష్టాత్మకమైన కార్యక్రమంలో తనకు విశిష్టమైన స్థానాన్ని కల్పించినందుకు తానా అధ్యక్షులు నిరంజన్ శృంగవరపు, తానా ప్రపంచ సాహిత్య వేదిక నిర్వాహకులు డాక్టర్ ప్రసాద్ తోటకూర, సమన్వయకర్త చిగురుమళ్ళ శ్రీనివాస్ లకు నారాయణరావు ధన్యవాదాలు తెలియజేశారు. ప్రముఖ కవి డాక్టర్ మోటూరి నారాయణరావు పలు కవితా సంపుటులు ముద్రించారు, పలురచనలు చేశారు. తెలుగు వెలుగు సాహిత్య వేదిక సంస్థలో ప్రధాన భూమిక పోషిస్తూ..జాతీయ ప్రధాన కార్యదర్శిగా పనిచేస్తూ అనేకమంది ఔత్సాహిక, వర్ధమాన కవులను ప్రోత్సహిస్తున్నారు. ఇటీవలే పటాన్ చెరు నియోజకవర్గంలో స్థానిక శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి సహకారంతో వెయ్యి మంది కవులతో జాతీయ సాహిత్య సంబరాలను విజయవంతంగా నిర్వహించి సాహిత్య లోకాన్ని ఆకర్షించారు. అంతర్జాలంలో తానా నిర్వహిస్తున్న ఈ భాషా దినోత్సవం కార్యక్రమం యప్ టీవీ ద్వారా అనేక యూరప్ దేశాల్లో ప్రత్యక్ష ప్రసారం అవటమే కాకుండా, తానా అధికారిక యూట్యూబ్ ఫేస్బుక్ చానల్లలో, ఈటీవీ భారత్ వంటి దాదాపు పది యూట్యూబ్ ఛానల్లలో ప్రత్యక్ష ప్రసారం కానుంది. డాక్టర్ మోటూరి నారాయణరావు కు అంతర్జాతీయ గుర్తింపు రావడం పట్ల పలువురు పెద్దలు, రాజకీయ నాయకులు, మిత్రులు, కవి పండితులు హర్షం వ్యక్తం చేశారు.



# నవసమాజ నిర్మాతలు ఉపాధ్యాయులు

- **బీజేపి రాష్ట్ర నేత గోదావరి అంజిరెడ్డి**
- **ఎస్ఆర్ ట్రస్ట్ అధ్వర్యంలో గురుపూజోత్సవం**

**పటాన్ చెరు, విశాలభారతి :** ఉపాధ్యాయులు నవసమాజ నిర్మాతలు అని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు గోదావరి అంజిరెడ్డి అన్నారు. సంగారెడ్డి జిల్లా రామచంద్రపురం పరిధిలోని గ్రాండ్ సితార హోటల్లో ఎస్ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గురుపూజోత్సవం ఘనంగా నిర్వహించారు.

ఎస్ఆర్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ సి.అంజిరెడ్డి, ఎస్ఆర్ ట్రస్ట్ అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి పాల్గొన్న ఈ కార్యక్రమానికి జిల్లాలోని ఉపాధ్యాయులు భారీ ఎత్తున హాజరయ్యారు. ఈ సందర్భంగా గోదావరి అంజిరెడ్డిలు మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి ఎంతో ఉన్నతమైనదని చెప్పారు. సమాజాన్ని సక్రమమైన మార్గంలో మార్చడానికి ఉపాధ్యాయులే ముఖ్య కారణం అని అన్నారు. దేశ పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత టీచర్లపైనే ఉంటుందని తెలిపారు. తలరాతలు మార్చేది ఆ బ్రహ్మ దేవుడైతే మన రాతలు మార్చి భవిష్యత్తుకు పునాది వేసేది ఉపాధ్యాయుడని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని ఉపాధ్యాయులు, ఉపాధ్యాయురాళ్లు, తదితరులు పాల్గొన్నారు.



# కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ కార్మికులకూ ఐఆరర్ ఇవ్వాలి



**తుర్కయంజాల్, విశాలభారతి:** మున్సిపాలిటీల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్, ఎన్ఎంఆర్, ఫిక్స్ డ్ పే తదితర సిబ్బంది అందరినీ పర్మినెంట్ చేయాలని, వేతనాలను కేటగిరీల వారీగా చెల్లించాలని, పర్మినెంట్ ఉద్యోగులకు చెల్లిస్తున్నట్లే కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ వారికి ఐఆర్ ఇవ్వాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో తుర్కయంజాల్ మున్సిపాలిటీ చైర్ పర్సన్ మల్రెడ్డి అనురాధకి, కమీషనర్ శ్రీకాంత్ కి కార్మికులతో కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి డి కిషన్ మాట్లాడుతూ ప్రస్తుతం పెరుగుతున్న నిత్యవసర సరుకుల ధరలతో పోలిస్తే మున్సిపల్ కార్మికులకు ఇస్తున్న వేతనం ఏ మూలకు సరిపోవడంలేదని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పక్క రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్లో ఇస్తున్నట్లుగా రూ.21000/ వేతనాలను ఇవ్వాలనీ, మున్సిపాలిటీల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్, ఎన్ఎంఆర్, ఫిక్స్ డ్ పే తదితర పద్ధతుల్లో పనిచేస్తున్న కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని, తెలంగాణ ప్రభుత్వం నియమించబోయే రెండవ పిఆర్సి కమిషన్ సిఫారసులలో భాగమైన మధ్యంతర భృతిని పర్మినెంట్ ఉద్యోగులతోపాటు మున్సిపల్ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులకు కూడా చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా మున్సిపల్ కార్మికులందరికీ ఇండ్లు ఇండ్ల స్థలాలు డబల్ బెడ్ రూములతో పాటు అన్ని ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. మున్సిపాలిటీల అభివృద్ధిలో కీలక భూమిక పోషిస్తున్న మున్సిపల్ కార్మికుల సమస్యల విషయంలో మున్సిపల్ అధికారులు పాలకవర్గాలు జోక్యం చేసుకొని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని కోరారు. లేనియెడల సీఐటీయూ ఆధ్వర్యంలో దశల వారి పోరాటాలకు కార్మికులనంతా సిద్ధం చేసి సెప్టెంబర్ 30వ తారీఖున చలో హైదరాబాద్ నిర్వహించి రాష్ట్ర వ్యాప్త నిరవధిక సమ్మెకు వెళ్తామని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తుర్కయంజాల్ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు మేతరి దాసు, శీలం.నగేష్, యూనియన్ జిల్లా నాయకులు నవీన్ కుమార్ సిఐటియు నాయకులు నక్కల్ల యాదగిరి, ఎంజె. ప్రకాష్ కారత్, పి.జగన్, కార్మిక నాయకులు రవి చందర్, అర్జున్ శివ మహిపాల్, మధు, రాజు తదితరులు పాల్గొన్నారు.



# బీసీలకు దామాషా ప్రకారం 50 శాతం సీట్లు కేటాయించాలి

**బిజెపి ఎన్నికల కమిటీ చైర్మన్ ఈటెల రాజేందర్ కి వినతి పత్రం అందజేసిన బీసీ ఐక్యవేదిక చైర్మన్ భేరి రామచందర్ యాదవ్**

**శేరిలింగంపల్లి విశాల భారతి:** తెలంగాణ రాష్ట్రంలోని బీసీలకు వారి దామాషా పద్ధతి ప్రకారం 50శాతం ఎమ్మెల్యే సీట్లు కేటాయించాలని బీసీ ఐక్యవేదిక చైర్మన్ రామచందర్ యాదవ్ డిమాండ్ చేశారు. బుధవారం బిజెపి ఎన్నికల కమిటీ చైర్మన్ లీడర్ రాజేందర్ ను కలిసి ఆయన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రామచంద్ర యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు అన్యాయం జరుగుతుందని బీసీల నాయకులను అనుగ్రక్కుతున్నారని బీసీలకు రాజ్యాధికారం రావాలని అందుకు అనుగుణంగా బీసీలకు దామాషా పద్ధతిలో వారికి తగిన ప్రాధాన్యత కేటాయించాలని ఈటల రాజేందర్ కు విన్నవించారు. దానికి సానుకూలంగా స్పందించిన ఈటల రాజేందర్ మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం బీసీలకు పెద్దపీట వేస్తూ వారికి తగిన ప్రాధాన్యత కల్పిస్తుంది అన్నారు. బీసీలకు న్యాయం చేసే దిశగా ఎప్పుడు బిజెపి ప్రభుత్వం ముందు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్,యాదవ సంఘం కార్యదర్శి అందేల కుమార్ యాదవ్, బిజెపి పార్టీ జిల్లా స్పోక్స్ పర్సన్ బండారి రమేష్, శేరిలింగంపల్లి బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు శ్రీనివాస్, నాయకులు మల్లేష్ ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్రంలో బిజెపిని అధికారంలోకి తెద్దాం

**రంగారెడ్డి జిల్లా సాంస్కృతిక శాఖ కో కన్వీనర్ కర్రెడ్ల నరేందర్ రెడ్డి.**

**షాద్ నగర్,విశాలభారతి:** బిజెపి నాయకులు, కార్యకర్తలు అందరం సమిష్టిగా పనిచేసి తెలంగాణలో బిజెపిని అధికారంలోకి తెద్దామని రంగారెడ్డి జిల్లా సాంస్కృతిక శాఖ కో కన్వీనర్ కర్రెడ్ల నరేందర్ రెడ్డి పిలుపునిచ్చారు.షాద్ నగర్ నియోజకవర్గంతో పాటు గజ్వేల్ నియోజకవర్గంలో బీజేపీ తరపున ఎమ్మెల్యే గా పోటీ చేయడానికి బిజెపి రాష్ట్ర కార్యాలయంలో బుధవారం దరఖాస్తు చేసుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతున్న ప్రజా వ్యతిరేక విధానాలతో ప్రజలు విసుగు చెందారని రాబోవు ఎన్నికలలో ఓటు ద్వారా కేసిఆర్ ప్రభుత్వంకు ప్రజలు బుద్ధి చెప్తారని ఆయన ధీమా వ్యక్తం చేశారు.బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడి తొమ్మిదిన్నర సంవత్సరాలు కావస్తున్నా ఎన్నికలలో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమయ్యిందని, ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చని అసమర్థత కేసిఆర్ ప్రభుత్వాన్ని గద్దెదించి బుద్ధిచెపుదాం అన్నారు. అధిష్టానం సానుకూలంగా స్పందిస్తే ఎన్నికల్లో గజ్వేల్ లో కేసిఆర్ పై పోటీకి సిద్ధమన్నారు.రాష్ట్రంలో ప్రజలు మార్పు కోరుకుంటున్నారని రాబోవు ఎన్నికలలో బిజెపికి పట్టం కట్టడం ఖాయమన్నారు.



# ఇళ్ళ పట్టాల పంపిణీ కేవలం ఎన్నికల స్టంట్ మాత్రమే

**టిపిసిసి సీనియర్ అధికార ప్రతినిధి సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి**

**మేడ్చల్ జిల్లా విశాలభారతి:** మంత్రి మల్లారెడ్డి ఎన్నికలు వస్తున్నాయని మళ్ళీ ప్రజలను మరొక్కసారి మోసం చేసి ఓట్లు దండుకోవాలనే దురుద్దేశంతోనే ఇళ్ళ పట్టాల పంపిణీకి తెరలేపారనీ టిపిసిసి సీనియర్ అధికార ప్రతినిధి సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి అన్నారు.

శామీర్ పేట మండలం బొమ్మరాసి పేట గ్రామంలో కూడా గతంలో కాంగ్రెస్ పార్టీ సర్వే నెంబర్ 311 లో గ్రామంలోని పేదలకు ఇళ్ల పట్టాలను పంపిణీ చేసింది. బుధవారం మంత్రి మల్లారెడ్డి అదే స్థలంలో మళ్ళీ గ్రామంలో సభ పెట్టి కొత్తగా పట్టాల పంపిణీ చేపడుతున్నామని,ఓట్ల కోసం దొంగ పట్టాల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారనీ పేర్కొన్నారు. ఇదేంటని ప్రశ్నించిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులను అక్రమంగా అరెస్టు చేసి శామీర్ పేట పోలీస్ స్టేషన్ కు తరలించారని తెలిపారు. ఈ సందర్భంగా హరి వర్ధన్ రెడ్డి వారితో మాట్లాడుతూ ఇళ్ళ పట్టాల పంపిణీ ఒట్టి బూటకమని, ఇది కేవలం ఎన్నికల స్టంట్ మాత్రమేనని,ఈ మోసపు మాటలను నమ్మి ప్రజలు ఆగం కావద్దని,పేద ప్రజలు ఎన్నికలప్పుడే మల్లారెడ్డికి గుర్తుకు వచ్చారని దుయ్యబట్టారు. ఇవి కూడా దొంగ పట్టాలేనని, రాబోయే ఎన్నికల్లో మల్లారెడ్డిని ఓడిస్తేనే మేడ్చల్ నియోజకవర్గ శని వదులుతుందని పేర్కొన్నారు. అరెస్ట్ అయిన వారిలో హరి వర్ధన్ రెడ్డి తో పాటు శామీర్ పేట, తూంకుంట కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ గౌడ్, భీమిడి జైపాల్ రెడ్డి, శామీర్ పేట మండల నాయకులు శ్రీనివాస్ రెడ్డి,బొమ్మ రాస్ పేట గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అశోక్, మూడు చింతలపల్లి మండల వైస్ ఎంపీపీ మంద శ్రీనివాస్ రెడ్డి, కొల్తూర్ గ్రామ సర్పంచ్ నల్ల శిల్పా యాదగిరి, అలియాబాద్, మజీద్ పూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాదగిరి, యట్టయ్య గౌడ్,నాయకులు పూరెల్లి జైపాల్ రెడ్డి, తుంకి బిక్షపతి, మూడు చింతలపల్లి యువజన కాంగ్రెస్, ఓబిసి సెల్ అధ్యక్షులు కటికల వైద్య నాథ్, కోరిపల్లి మహేష్, శ్రీశైలం యాదవ్,భరత్, కృష్ణా రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, నర్సింగరావు గౌడ్, అమరేందర్ మంత్రి మల్లారెడ్డిని ప్రశ్నించేందుకు వెళ్లిన కాంగ్రెస్ కార్యకర్తలు అందరిని అరెస్టు చేసి శామీర్ పేట్ పోలీస్ స్టేషన్ కి తరలించారు .



# అన్నదానం కోసం రూ. 50 వేలు అందజేసిన నీలం మధు

**జన్నారం, విశాల భారతి:** శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా బుధవారం నాడు బొల్లారం మున్సిపల్ పరిధిలోని పోచమ్మ బస్తీలో ఉన్న సూర్య భగవానుని మందిరంలో అన్నదానం కోసం 50 వేల రూపాయలు ఎన్ఎంఆర్ యువసేన వ్యవస్థాపక అధ్యక్షులు, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నీలం మధు ముదిరాజ్ అందజేశారు. ఎన్ఎంఆర్ యువసేన నాయకులు ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఆలయ కమిటీ సభ్యులు నీలం మధు ముదిరాజ్ కి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.



యాదవ సేన తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో బుధవారం రాత్రి ముషీరాబాద్ జవహార్ నగర్ కమిటీ హాల్లో శ్రీకృష్ణాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి. భజనలు సాంస్కృతిక కళా ప్రదర్శనలతో మెరుగు శ్రీనివాస్ యాదవ్, మెరుగు రవీందర్ యాదవ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమిటీ ప్రతినిధులు నీలం శ్రీనివాస్ యాదవ్, కిషన్ యాదవ్, మల్లేష్ యాదవ్, మేకల శ్రీనివాస్ యాదవ్, రాజు యాదవ్ తోపాటు కమిటీ ప్రతినిధులు యాదవులు ప్రజలు భారీగా పాల్గొన్నారు.

విశాల భారతి
తెలుగు దినపత్రిక
vishalabharathi
Telugu Daily
GENERAL NEWS
www.vishalabharati.com
epaper:vishalabharati.com
05
గురువారం,
07 సెప్టెంబర్ 2023
హైదరాబాద్

# నేటి నుంచి జక్కిడి ప్రభాకర్‌రెడ్డి ‘ ప్రజాచైతన్య పాదయాత్ర’

## నియోజకవర్గ కాంగ్రెస్‌శ్రేణులు తరలిరావాలని పిలుపు



**ఎల్బీనగర్ , విశాల భారతి :** కాంగ్రెస్‌పార్టీ జాతీయ నేత రాహుల్ గాంధీ ‘భారత్ జోడో యాత్ర’ కార్యక్రమం చేపట్టి ఏడాది పూర్తయిన సందర్భంగా ఎల్బీనగర్‌నియోజకవర్గంలో నేటి నుంచి ‘ ప్రజాచైతన్య పాదయాత్ర’ నిర్వహిస్తున్నట్లు టీపీసీసీ మెంబర్, కాంగ్రెస్‌పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి జక్కిడి ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. గురువారం సాయంత్రం 4గంటలకు నాగోల్ గాంధీ విగ్రహం నుంచి యాత్ర ప్రారంభమవుతుందని తెలిపారు. నియోజకవర్గ కాంగ్రెస్ శ్రేణులు భారీ సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు.

**ప్రజలు తప్పుడు సర్వేలను నమ్మొద్దు**

అనంతరం ఎల్బీనగర్‌లో మీడియాతో మాట్లాడుతూ ఎల్బీనగర్ ఎమ్మెల్యే టికెట్ పై తనకు ఎలాంటి సందేహం లేదని, పక్కాతనకే వస్తుందని జేపీఆర్‌ధీమా వ్యక్తం చేశారు. కొందరు సోషల్ మీడియాలో తప్పుడు సర్వే ల పేరుతో ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి ఫేక్‌సర్వేలు , ఫేక్ వార్తలు దయచేసి ఎల్బీనగర్ ప్రజలు నమ్మవద్దని కోరారు.



**ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన జక్కిడి ప్రభాకర్‌రెడ్డి**

**మాజీ పీసీసీ ప్రెసిడెంట్, నల్గొండ ఎంపీ ఎన్. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీ జాతీయ ఎన్నికల కమిటీ మెంబర్‌గా నియామకమైన సందర్భంగా టీపీసీసీ మెంబర్, కాంగ్రెస్‌పార్టీ ఎల్బీనగర్ ఇన్‌చార్జి జక్కిడి ప్రభాకర్‌రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. బుధవారం ఉత్తమ్‌కుమార్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన ప్రభాకర్‌రెడ్డి పూలబొకే ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు.**

# ‘యూఎల్‌సీ’ సమస్యలు పరిష్కరించండి

## సీఎస్ శాంతి కుమారికి విన్నవించిన ఎమ్మెల్య దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి

**ఎల్బీనగర్ , విశాల భారతి:** హస్తినాపురం డివిజన్ పరిధిలోని దాతునగర్ కాలనీ ప్రజలు ఎన్నో ఏండ్లుగా ఎదుర్కొంటున్న యూఎల్‌సీ సమస్యలు పరిష్కరించాలని మూసీరివర్ డెవలప్‌మెంట్‌కార్పొరేషన్‌చైర్మన్, ఎల్బీ నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతకుమారిని కోరారు. బుధవారం ఆయన సచివాలయంలో ఆమెను కలిశారు. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ దాతునగర్‌లో 1505 గజాల స్థలం యూఎల్‌సీలో ఉందన్నారు. అయితే దాదాపు 470 గజాల స్థలం రెగ్యులరైజేషన్ చేశారని, మిగిలిన స్థలం రెగ్యులరైజేషన్ చేయకపోవడంతో దాదాపు 254 ఇండ్ల వాసులకు సెక్షన్ 22ఏ ప్రకారం రిజిస్ట్రేషన్లు జరగడం లేదని తెలిపారు. రిజిస్ట్రేషన్లు



కాకపోవడంతో వారు ఇండ్లు కట్టుకోవడానికి పర్మిషన్లు రావడం లేదని చెప్పారు. వెంటనే యూఎల్సీ సమస్యలు పరిష్కరించాలని సీఎస్‌ను కోరారు. ఈ సందర్భంగా సీఎస్‌శాంతి కుమారి అధికారులతో మాట్లాడి సాధ్యమైనంత త్వరగా యూఎల్సీ భూముల పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో దాతునగర్ కాలనీ సభ్యులు పద్మిని, తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా వుండాలి

- ప్రతి ఒక్కరు జాగ్రత్తలు పాటించాలి
- ప్రభుత్వ విప్ ఆరెకపూడి గాంధీ



శేరిలింగంపల్లి విశాల భారతి

భారీ వర్షాలు కురుస్తున్నందువల్ల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని ప్రభుత్వ విప్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ తెలిపారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండలని, అత్యవసర పరిస్థితిలో తప్ప ఇంటి నుండి బయటకు రావొద్దని సూచించారు. ప్రతి ఒక్కరు కనీస స్వీయ రక్షణ చర్యలు పాటించాలని,భారీ వర్షాల నేపథ్యంలో అనవసరంగా రిస్క్ తీసుకోవద్దని,అత్యవసరమైతే తప్ప ప్రజలు బయటకు రాకూడదన్నారు.ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొవలని,తగు జాగ్రత్తలు పాటించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.అదేవిధంగా కరెంట్ స్థంబాలకు,విద్యుత్ వైర్లను,ట్రాన్స్ఫార్మర్లను తాకావద్దు అని,మ్యాన్ హోల్స్, డ్రైనేజీలను చూసుకొని నడవాలని,చిన్న పిల్లలను ఎట్టి పరిస్థితుల్లో ఇంటి నుండి బయటకు రాకుండా,తల్లి తండ్రులు జాగ్రత్త పాటించాలని అని కోరారు.సీజన్ మార్పుతో వాతావరణంలో వచ్చే మార్పుల వల్ల వైరల్ జ్వరాలు వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని,పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు.మీ చుట్టూ పక్కల అత్యవసర పరిస్థతుల్లో పోలీస్,జిహెచ్ఎంసి సిబ్బందికి,వార్డ్ కార్యాలయం, ఎమ్మెల్యే కార్యలయంకు ఫోన్ ద్వారా సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు. అని,ఎల్లవేళలో అందుబాటులో ఉంటామని, ఏ చిన్న సమస్య ఎదురైన మా దృష్టికి తీసుకువస్తే తప్పకుండా పరిష్కరిస్తామని ప్రభుత్వ విప్ గాంధీ తెలియచేశారు.

# అక్షరంతో అజ్ఞానం తొలగిపోతుంది..

**ప్రతి యేడాది సెప్టెంబర్ 8వ తేదీని "అంతర్జాతీయ అక్షరాస్యతా దినోత్సవం"గా జరుపుకోవడం ఆనవాయితీ. 1965వ సంవత్సరం, నవంబర్ 17వ తేదీన యునెస్కో సభ్యదేశాల విద్యాశాఖా మంత్రుల మహాసభ అనంతరం.. అంతర్జాతీయ అక్షరాస్యతా దినోత్సవం ప్రకటించబడింది. ఆ తరువాత 1966వ సంవత్సరం నుండి ప్రతి యేడాదీ క్రమం తప్పకుండా జరుపుకుంటున్నాం.**



ప్రతి వ్యక్తి జీవితానికి విద్య ఎంతో వెలుగునిస్తుంది. విద్య అంటే కేవలం పాఠ్యపుస్తకాలు బట్టిపట్టడం కాదు. ఈసమాజంలో బతికేందుకు అవసరమైన జ్ఞానాన్ని సంపాదించుకోవడం అక్షరాస్యత కిందే వస్తుంది. ఒకరి నుంచి మోసపోకుండా ఉండేందుకు విద్య ఉపయోగపడుతుంది. నేడు నిరక్ష్యరాస్యులు ఎన్నో ఇబ్బందులు పడుతుంటారు. అలాగే త్వరగా మోసపోతూ ఉంటారు. దీనికి కారణం అక్షరాస్యతకు వారు దూరంగా ఉండటమే. దేశంలో సంపూర్ణ అక్షరాస్యత సాధించాలని కేంద్రప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. అయినా.. ఈలక్ష్యానికి అడుగడుగునా అడ్డంకులే. ప్రపంచ వ్యాప్తంగా కూడా అక్షరాస్యత శాతాన్ని పెంచడానికి ఐక్యరాజ్యసమితి అనేక చర్యలు తీసుకుంటోంది. ప్రపంచంలోని కొన్నిదేశాలు అన్ని రకాలుగా వెనుబడి ఉండటానికి నిరక్షరాస్యత ముఖ్య కారణంగా చెప్పవచ్చు. అంతర్జాతీయ అక్షరాస్యతా దినోత్సవం ముఖ్య ఉద్దేశ్యం ఏంటంటే... అక్షరాస్యతను వ్యక్తులు మరియు సంఘాలకు అందించటం. ఇది పిల్లల్లో విద్యపైనేగాకుండా, వయోజన విద్యమీద కేంద్రీకరించబడుతుంది.

అంతర్జాతీయ అక్షరాస్యతా దినోత్సవం 2023 థీమ్: 'పరివర్తనలో ఉన్న ప్రపంచం కోసం అక్షరాస్యతను ప్రోత్సహించడం: స్థిరమైన మరియు శాంతియుత సమాజాలకు పునాదిని నిర్మించడం'.. మనం అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవాన్ని ఎందుకు జరుపుకుంటాము..?

అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవం యొక్క ప్రధాన లక్ష్యం అక్షరాస్యతపై అవగాహన పెంచడం, తద్వారా ప్రతి ఒక్కరూ వారి సామాజిక మరియు వ్యక్తిగత హక్కులను తెలుసుకుంటారు. మనం జీవించడానికి ఆహారం అవసరం కాబట్టి, మన వ్యక్తిగత మరియు సామాజిక అభివృద్ధికి అక్షరాస్యత అవసరం. పేదరికం రేటులో అపారమైన పెరుగుదల, అనియంత్రిత జనాభా పెరుగుదల, లింగ అసమానత మొదలైన వాటి నేపథ్యంలో, ఈ సమస్యలను తొలగించే లక్ష్యంతో యునెస్కో ఈ దినోత్సవాన్ని జరుపుకోవాలని నిర్ణయించింది. వారి నిర్మూలన వ్యక్తులు ఎదగడానికి మాత్రమే కాకుండా దేశం యొక్క మొత్తం ఎదుగుదలకు మరియు పురోగతికి దోహదం చేస్తుంది యునెస్కో తన తన కార్యక్రమాలను 5 రంగాలలో నిర్వహిస్తుంది, అవేంటంటే... విద్య, ప్రకృతి విజ్ఞానం, సామాజిక, మానవ శాస్త్రాలు, సంస్కృతి, కమ్యూనికేషన్లు, ఇన్ఫర్మేషన్. యునెస్కో, విద్య ద్వారా "అంతర్జాతీయ నాయకత్వం" కోసం అవకాశాల కల్పనలో తన వంతు కృషి చేస్తుంది. దీని ప్రధాన ఉద్దేశం వివిధ దేశాలలో విద్యావిధానలను క్రమబద్ధీకరించడం, ట్రైనింగ్ రీసెర్చ్‌లు చేపట్టడం. సాంస్కృతిక, శాస్త్రీయ ఉద్దేశాలు కలిగిన ప్రాజెక్టులను చేపడుతుంది. భావ వ్యక్తీకరణ స్వాతంత్ర్యాన్ని, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీని ప్రోత్సహిస్తుంది. మీడియా ద్వారా, సాంస్కృతిక భిన్నత్వాలను తెలియజేసి, రాజకీయ సిద్ధాంతాలను తయారుజేయడం. వివిధ ఈవెంట్‌లను ప్రోత్సహించడం లాంటివి చేస్తుంది.

**విద్య ఓ వరం ఎందరికో జీవనాధారం,**

**తెగిన జీవితాలకి ఆధారం, విద్య ఓ శిఖరం.....**

మనిషినీ మహోన్నతుడిగా తీర్చిదిద్దేది విద్య ఒక్కటే.. విషయ పరిజ్ఞానంతో బాటు అక్షరజ్ఞానం ఉంటేనే, ఏం జరుగుతుందో.? ఏం చేస్తున్నామో.? ఒక అవగాహన కలిగి ఉంటాము. కావునా నేడు విద్య చాలా ప్రాముఖ్యతను కలిగి ఉంటుంది....

చదువుకు ఉన్న ప్రాధాన్యతను ప్రతి ఒక్కరూ గుర్తించాలి, పేదరిక నిర్మూలనకు చదువే ఆయుధము, ప్రశాంతమైన వాతావరణంలో, వారి ఇష్ట ప్రకారం విద్యావంతులు అయ్యేలా మార్గదర్శకం చేయాలి. ఆహ్లాదకరమైన వాతావరణంలో పిల్లలకు విద్యను అందించాలి. అప్పుడే వారు సంతోషంతో మరింత సమర్థవంతంగా నేర్చుకోగలరు. విద్య అంటే కేవలం పుస్తకాలే కాదు... అదనపు పాఠ్య ప్రణాళిక కార్యకలాపాలు... అనగా ఆటలు, పాటలు, కళలు మరియు వ్యాయామం మొదలగునవి. ఇవి కూడా విద్యలో ఒక భాగమే...వీటితో పాటు విద్యను అందించడం ద్వారా పిల్లలు మరింత విజ్ఞానవంతులుగా తయారవుతారు. కాబట్టి విద్యను బేఖాతరు చెయ్యొద్దు. "నీ లోని అత్యున్నత సామర్థ్యాన్ని వెలికి తీసేదే అసలైన విద్య. మానవత్వమనే పుస్తకాన్ని మించిన పుస్తకం ఏముంటుంది?" ఎమ్.కె.గాంధీ



జాజుల దినేష్.
9666238266.


# నేటి నుంచి ‘మేరామిట్టి మేరాదేశ్’ ప్రారంభం

## ఆర్కేపురం డివిజన్‌లో ప్రారంభించనున్న బీజేపీ నేత లక్ష్మణ్

**మహేశ్వరం, విశాల భారతి:** నేటి నుంచి చేపట్టనున్న గడపగడపకు బీజేపీ చేపట్టనున్న ‘మేరామిట్టి మేరాదేశ్’ కార్యక్రమం సక్సెస్ కావాలని మహేశ్వరం నియోజకవర్గం ఆర్కేపురం డివిజన్ కమర్షియల్ టాక్స్ కాలనీలోనీ ఆంజనేయ స్వామి ఆలయంలో మహేశ్వరం నియోజకవర్గం బీజేపీ ఇన్‌చార్జి అందెల శ్రీరాములు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురువారం సాయంత్రం 5 గంటలకు బీజేపీ ఓబీసీ జాతీయ నేత లక్ష్మణ్ ప్రారంభిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్కే పురం డివిజన్ కార్పొరేటర్ రాధా ధీరజ్ రెడ్డి, రంగారెడ్డి అర్బన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పిట్ట ఉపేందర్, డివిజన్ అధ్యక్షులు ముంత రాములు, మహిళా మోర్చా నాయకురాల్లు, బిజెపి, బిజెవైఎం నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.




శ్రీకృష్ణుడి వేషదారణలో డీసీసీబీ వైస్ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య మనవడు నిర్వాణ్